నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# నల్లగొండ

ఆదివారం 5 నవంబర్ 2023 | NALGONDA | పేజీలు : 12
SUNDAY, NOVEMBER 5, 2023 | | PAGES

# నిశిరాత్రి కరెంట్ హత్యలు

## సమైక్య పాలనలో రాత్రి కరెంట్‌కు బలైన రైతులు

**2010 నుంచి 2014 వరకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 290 మంది మృత్యువాత**

**ఆర్థికంగా కుంగిపోయిన బాధిత కుటుంబాలు**

**నాడు రోజుకు రెండు, మూడు గంటల్ కరెంట్**



**ఎప్పుడొస్తుందో.. ఎప్పుడు పోతుందో తెలియని దుస్థితి**

**రాత్రిళ్లు బోరు బాయిల కాడ రైతుల పడిగాపులు**

**కరెంట్ షాక్, పాముకాట్లతో మరణ మృదంగం**

**స్వరాష్ట్రంలో 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా**

**నాణ్యమైన కరెంట్‌తో తీరిన కష్టాలు**

**కాంగ్రెస్‌ను నమ్మితే కరంట్ కాట కల్సినట్టే అంటున్న రైతాంగం**

5లో..

సాగును నమ్ముకున్న రైతుల కష్టాలు సమైక్య పాలనలో అన్నీ ఇన్నీ కావు. బంగారం లాంటి భూములకు సైతం సాగునీటి వసతి కల్పించలేకపోయిన పాలకులు.. భూగర్భ జలం ఆధారం గానే బోర్లు, బావులతో వ్యవసాయం చేద్దామనుకున్న రైతులకు ఎన్నడూ సరిగ్గా కరెంట్ ఇచ్చింది లేదు. కేవలం రోజుకు రెండు, మూడు గంటల సరఫరా. అదీ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియదు. ఫలితంగా పంటను కాపాడుకునేందుకు నిత్యం రైతుల ఆందోళనలు, ధర్నాలు, సబ్ స్టేషన్ల ముట్టడి కొనసాగుతుండేవి. అర్ధరాత్రి కరెంట్ పాపానికి వందల మంది రైతుల షాక్ గుర్రై, పాము కాట్లతో బాయిల కాడ మృత్యువాత పడ్డారు. 2010 నుంచి 2014 వరకు కేవలం నాలుగేండ్లలోనే ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 290 మంది రైతులు ఇలా కన్ను మూశారు. 50 మందికిపైగా దివ్యాంగులుగా మారారు. ఫలితంగా అప్పటి వరకూ ఉన్నంతలో ఎంతో కొంత బాగున్నా ఆయా కుటుంబాలు చీకట్లోకి వెళ్లిపోయాయి. ఇదంతా కాంగ్రెస్ పాలనలో జరిగిందే. మళ్లీ ఇప్పుడు ఎన్నికల సమయాన కల్ల బొల్లి మాటలతో కాంగ్రెస్ నాయకులు మభ్య పెట్టే ప్రయత్నం చేస్తుండగా రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆనాటి భయానక రోజులను గుర్తు చేసుకుంటూ మండిపడుతున్నారు. కాంగ్రెస్‌కు అవకాశమిస్తే మళ్లీ కరెంట్ కష్టాలను కొనితెచ్చుకున్నట్టేనని చెప్తున్నారు.

*– నల్లగొండ సిటీ, నవంబర్ 4*

## సీఎం కేసీఆర్ మలి విడుత ఎన్నికల ప్రచారం
# షెడ్యూల్ ఖరారు

**14న హాలియాలో బహిరంగ సభ**

**20న నకిరేకల్, నల్లగొండలో..**

**21న సూర్యాపేటలో..**

**తొలి విడుతలో 8 నియోజకవర్గాల్లో పూర్తి**



నల్లగొండ ప్రతినిధి, నవంబర్4 (నమస్తే తెలంగాణ) : బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ మలివిడుత ఎన్నికల ప్రచారం ఖరారైంది. ఈ నెల 13వ తేదీ నుంచి మొత్తం 54 బహిరంగ సభల్లో కేసీఆర్ పాల్గొని పార్టీ అభ్యర్థుల తరపున ప్రచారం నిర్వహించనున్నారు. అందులో భాగంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో మిగిలిన నాలుగు నియోజకవర్గాల్లో సీఎం కేసీఆర్ పర్యటించనున్నారు. ఈ నెల 14న హాలియాలో

మిగతా 7లో...

# రెండో రోజు 20 నామినేషన్లు

**దేవరకొండలో నామినేషన్ వేసిన బీఆర్ఎస్ అభ్యర్థి రవీంద్రకుమార్**

**జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు వచ్చిన నామినేషన్లు 34**




దేవరకొండలో రిటర్నింగ్ అధికారి శ్రీరాములుకు నామినేషన్ పత్రాలు అందజేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి రమావత్ రవీంద్రకుమార్, బీఆర్ఎస్ నాయకులు గుత్తా అమిత్‌రెడ్డి తదితరులు

3లో..

అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతున్నది. శనివారం రెండో రోజు జిల్లా వ్యాప్తంగా 20 నామినేషన్లు దాఖలయ్యాయి. దేవరకొండలో బీఆర్ఎస్ అభ్యర్థి రమావత్ రవీంద్రకుమార్ రెండు సెట్ల నామినేషన్లు వేశారు. అక్కడే కాంగ్రెస్ అభ్యర్థితో పాటు స్వతంత్ర అభ్యర్థి నామినేషన్ వేశారు. నాగార్జునసాగర్‌లో ముగ్గురు, మిర్యాలగూడలో ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు, నల్లగొండలో ఏఐఎఫ్‌బీతోపాటు నలుగురు స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్ వేశారు. మునుగోడులో సోషల్ జస్టిస్ పార్టీ ఆఫ్ ఇండియాతోపాటు నలుగురు స్వతంత్ర అభ్యర్థులు, నకిరేకల్‌లో ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్ వేశారు. ఇప్పటివరకు ఆరు నియోజకవర్గాల్లో 31 మంది అభ్యర్థులు 34 సెట్ల నామినేషన్లను దాఖలు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి ఆర్‌వీ కర్ణన్ వెల్లడించారు.

– నల్లగొండ, నవంబర్ 4

# రైతు వ్యతిరేక పార్టీ కాంగ్రెస్

**బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు**

**పదేండ్లలో జరిగిన అభివృద్ధిపై చర్చ పెట్టాలి..**

**సీఎం కేసీఆర్‌కు అండగా నిలబడాలి**

**ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ మిర్యాలగూడ అభ్యర్థి, ఎమ్మెల్యే భాస్కర్‌రావు**

2లో..



మిర్యాలగూడ రూరల్ : జప్తి వీరప్పగూడెంలో వృద్ధురాలిని ఆప్యాయంగా పలకరిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే భాస్కర్ రావు